పథకాలతో పేదల జీవితాల్లో మార్పు

శ్రీపర్రులో ఎమ్మెల్యే కొఠారు పర్యటన

ఏలూరు రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో ఎంతో మార్పు తెచ్చిందని, అందువల్లే ప్రజలు మళ్లీమళ్లీ వైఎస్సార్ సీపీ పాలన రావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీహాలు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. నాలుగున్నరేళ్ల పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. ఇంటింటికీ కుళాయి, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ క్లినిక్ కేంద్రాలు ఏర్పాటు కావడంపై ప్రజలు ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. వై ఏపీ నీడ్స్ కార్యక్రమంలో భాగంగా తొలుత ఆయన ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులతో మాట్లాడారు. కూడలిలో పార్టీ జెండా ఎగరేశారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సైదు భాగ్యలక్ష్మి, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, పార్టీ గ్రామ నాయకుడు మండల సుభాని, జెడ్పీటీసీ మండల సరస్వతి, మండల కొండలరావు, పార్టీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, మాదేపల్లి సర్పంచ్ కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, ఉపసర్పంచ్ నరహరిశెట్టి రాధాకృష్ణ, సైదు వజ్రం, కొక్కిరాయిలంక నాయకుడు అశోక్, ఎంపీడీఓ ప్రణవి, తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


శ్రీపర్రులో సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు, ఎమ్మెల్సీ వెంకటరమణ, నాయకులు


వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్సీ

వైభవంగా ధనత్రయోదశి మహోత్సవం


విశేష అలంకరణలో మహాలక్ష్మీదేవి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక పాత బస్టాండు వద్ద ఉన్న పాండురంగ స్వామి దేవస్థానంలో ధనత్రయోదశి మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ధనత్రయోదశి, శని త్రయోదశి, మాస శివరాత్రి, నరక చతుర్థి పుణ్య, పవిత్ర దినాలు ఒకే రోజు వచ్చిన అరుదైన దినం కావడంతో విశేష పూజలు చేశారు. భక్తులు స్వయంగా ఈశ్వరునకు పంచామృత అభిషేకం, లక్ష్మీ సహిత కుబేర స్వామి వ్రతం, శనీశ్వరునికి కృష్ణతిలలతో హోమం, మన్యు హోమం, రుద్రహోమం, మహాలక్ష్మి మూలమంత్ర హోమాలు నిర్వహించారు. మహాలక్ష్మీదేవికి విశేష అలంకరణ చేశారు. పూర్ణాహుతి నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.

బాలలకు వ్యాసరచన పోటీలు

ఏలూరు (టూటౌన్): బాలల్లో నైపుణ్యాన్ని, ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు దోహదపడతాయని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీవీ బుల్లి కృష్ణ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవం ప్రత్యేకత అనే అంశంపై శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయం వద్ద ఈ పోటీలు నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బుల్లి కృష్ణ మాట్లాడుతూ వ్యాసరచన వంటి వక్తృత్వ పోటీల వల్ల పోటీ తత్వంతో పాటు సభలు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర, జాతీయ, ప్రపంచ విష యాల పట్ల పరి జ్ఞానం పెంపొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శం


ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఆర్ఓ వెంకటేశ్వర్లు

ఏలూరు(మెట్రో): స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆజాద్ విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని, మైనారిటీ విద్యా, వెనుకబడిన వర్గాల వారీ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎస్ఎస్ కృపావరం, కలెక్టరేట్ ఏఓ ఎస్.రమాదేవి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు చల్లన్న దొర, ఎండీ షా, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం


వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆయుర్వేద వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధి మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో స్థానిక రామకోటి ప్రాంగణంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు బీపీఎం నగేష్ బృందం 123 మందికి వైద్య పరీక్షలు నిర్వహిచారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. బొలిశెట్టి సురేష్ కుమార్, చెన్న వెంకట్రామయ్య, సన్నిధి సాయిరాం తదితరులు రోగులకు సేవలు అందించారు.

హెచ్ఐవీ చిన్నారులను ఆదరించాలి

ఏలూరు (టూటౌన్): హెచ్ఐవీ బాధిత చిన్నారులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ శర్మిష్ఠ కోరారు. మానవత ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధిత బాల బాలికలు 25 మందికి ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని ఆర్‌బీఎస్‌కే సెంటర్ వద్ద శనివారం పోషకాహారం పంపిణీ చేశారు. ఆర్ఎంఓ డాక్టర్ పీఏఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ బ్యూలా, మానవత జిల్లా కేంద్ర నియంత్రణ, విద్యానిధి చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ఏలూరు (టూటౌన్): అమెరికా మద్దతుతో పాలస్తీనాపై ఇజ్రాయేల్ సాగిస్తోన్న యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ ఏలూరులో సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పవర్‌పేట రైల్వే స్టేషన్ నుంచి ఆర్ఆర్‌పేట పార్కు వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సీపీఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, న్యూడెమోక్రసీ ఏలూరు నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. గత మూడు నెలలుగా ఇజ్రాయేల్ పాలస్తీనా, గాజాలపై బాంబుల వర్షం కురిపిస్తోందన్నారు. అమెరికా వత్తాసుతో ఇజ్రాయేల్ ఈ దాడులకు తెగబడుతోందని తెలిపారు. ఇజ్రాయేల్ దాడులు ఆసుపత్రులు, చిన్నారులు, మహిళలపై నిర్వహించడం సిగ్గు చేటన్నారు. ఈ దాడుల్లో వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతిని కోరుకునే ప్రతిఒక్కరూ ఇజ్రాయేల్ దాడులను ఖండించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం భారత దేశ గత అలీన విధానాన్నివిడనాడి అమెరికా ఎటు చెబితే అటు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజా స్వామ్యవాదులు, పౌర సమాజం పాలస్తీనాపై ఇజ్రాయేల్ దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, బండి వెంకటేశ్వరరావు మాట్లాడారు. వామపక్ష పార్టీల నాయకులు బి.జగన్నాథం, వి.సాయిబాబు, పిచ్చుక ఆదిశేషు, యర్రా శ్రీనివాసరావు, కాకా నాని, క్రాంతి, కురెళ్ల వరప్రసాద్, హకీమ్, సాయన బాలు, కొల్లూరి సుధారాణి, గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బాణసంచా.. జోరుగా దందా

ఏలూరు టౌన్: చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి. ఈ పండుగను కులమతాలకు అతీతంగా ప్రజలు నిర్వహించుకుంటారు. ఏటా బాణసంచా ధరలు పెరిగిపోతున్నాయి. దుకాణాల నిర్వహణ భారంగా మారడంతో ధరలు పెంచడం తప్పడం లేదని దుకాణదారులు చెబుతున్నారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏటా సుమారు 50 వరకు బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తారు. దుకాణాల ఏర్పాటుకు లైసెన్స్, గ్రౌండ్ పర్మిషన్, జీఎస్టీ, మున్సిపల్ టాక్స్, అగ్నిమాపక అనుమతులు, రెవెన్యూ, పోలీస్ అనుమతులు తీసుకోవడం తలకుమించిన భారంగా మారిందని దుకాణదారులు గగ్గోలు పెడుతున్నారు. పర్మినెంట్ లైసెన్స్ ఉన్న కొందరు నిర్వహణ కమిటీగా ఏర్పడి ఏటా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ అనుమతులతో పాటు తాత్కాలిక లైసెన్స్‌లు ఇస్తూ బాణసంచా వ్యాపారం చేస్తున్నారు. గ్రౌండ్ పర్మిషన్‌కు రూ.30 వేలు, జీఎస్టీ రూ.16,500, షెడ్లు వేసినందుకు రూ.12 వేలు, మున్సిపల్ టాక్స్ రూ.2500, తాత్కాలిక లైసెన్స్‌కు రూ.3 వేలు చొప్పున వసూలు చేస్తున్నారని, అనుమతులకు భారీ ఎత్తున చేతులు తడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని దుకాణదారులు వాపోతున్నారు. ప్రస్తుతం ఏలూరు ఇండోర్ స్టేడియంలో తాత్కాలిక లైసెన్స్‌లతో 22 దుకాణాలు, పర్మినెంట్ లైసెన్స్‌లతో 28 దుకాణాలు ఏర్పాటు చేశారు.

సమాజానికి దిశానిర్దేశం చేసే రచనలు రావాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాజానికి దిశానిర్దేశం చేసే రచనలు సాహిత్యకారుల నుంచి రావాలని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి కోరారు. శనివారం స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి భవనంలో నిర్వహించిన అక్షరం ఆర్ట్స్ సంస్థ 26వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాహిత్య రంగానికి, రచనలకు ఆదరణ తగ్గిందనే మాట అవాస్తవమన్నారు. నేటికీ విలువలతో కూడిన సాహిత్యానికి ప్రజాదరణ మెండుగా ఉందని చెప్పారు. మారుతున్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో తొలుత రేడియోలు, అనంతరం టీవీలు, ప్రస్తుతం మొబైల్‌ఫోన్లు వంటివి ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, దానివల్ల సాహిత్యం కొంత వెనకబాటుకు గురైనా నేడు తిరిగి సాహిత్య రంగం బలం పుంజుకుందని తెలిపారు. కత్తి కంటే కలం గొప్పదని ఇప్పటికీ ప్రజలు విశ్వసిస్తున్నారని, ప్రజల్లో ఉన్న సానుకూలతను ఆకర్షణగా మలచాల్సిన బాధ్యత సాహిత్యకారులపై ఉందని అన్నారు. అక్షరం ఆర్ట్స్ అధ్యక్షుడు రాములు ఇప్పటికీ సామాజిక పరిస్థితులను ముఖ్యఅంశంగా తీసుకుని శతక రచనలు చేయడం అభినందనీయమన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి మాట్లాడుతూ సామాజిక స్పృహతో రాసే సాహిత్యమే పది కాలాల పాటు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటుందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సాహిత్య పరిశోధకుడు లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు జీవనదుల్లా నిరంతరం చైతన్యంతో ప్రవహించాలన్నారు. అక్షరం ఆర్ట్స్ అధ్యక్షుడు రాములు రచించిన వెలుగు పూలు శతక పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. వేమన ప్రజా భాషలో ప్రజలకు అర్థమయ్యే భాషలో పద్య రచన చేసిన వారసత్వంలో రాములు కొనసాగుతున్నారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేస్తోన్న తెలుగు అధ్యాపకురాలు కొలిపాక అరుణకు సాహితీ సుధ అనే బిరుదుతో సత్కరించారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీపాద శ్రీవల్లభ కూచిపూడి నాట్య నిలయం నాట్య గురు మేడరమెట్ల శిరీష, ఆమె శిష్యులు చేసిన ఆనంద తాండవం, గణేష స్తుతి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యకుడు పి.మంగరాజు ఆలపించిన అభ్యుదయ గీతాలు ఆకట్టుకున్నాయి. ఆర్‌వీఎస్ రాజు, పెదపాటి రామకృష్ణ, గరికిపాటి కాళిదాసు, మోతే శ్రీనివాస నారాయణ, ఆలపాటి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. వై.ఆనందనాయుడు, శుభశ్రీ,గురుశర్మ, డి.హేమ సుందర్, ప్రకాష్ రావు మొదలగు వారు పాల్గొనగా సభా సంచాలకులుగా నాగాస్త్ర వ్యవహరించారు.


అధ్యాపకురాలు అరుణను పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు

వాల్‌పోస్టర్ విడుదల

పెదపాడు: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం వాల్ పోస్టర్, కరపత్రాలను సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ ఆవిష్కరించారు.

పేరు మార్పు

మధ్యాహ్నపు బలరామ్ S/O మధ్యాహ్నపు రామకృష్ణ దాసు నివాసం డోర్.నెం.:1-4-5, పడమర వీధి, గాంధీ మైదానం నా పేరు మధ్యాహ్నపు బలరామ్ (పాతది) మధ్యాహ్నపు బలరామ్ (కొత్తది) మార్చుకున్నాను. ఇక మీదట అన్ని కార్యకలాపాలకు ఇతర డాక్యుమెంట్లకు నా పేరును మధ్యాహ్నపు బలరామ్ (కొత్తది) మార్పు గమనించగలరు.

రామాలయాన్ని పరిరక్షించాలి

ఏలూరు (టూటౌన్): ఏలూరు పాతబస్టాండ్ వద్ద ఉన్న రామాలయాన్ని పరిరక్షించాలంటూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఆలయ వంశపారంపర్య ట్రస్టీ బందిలి భీమరాజు మాట్లాడుతూ తమ తాత, తండ్రి తర్వాత నేడు తన ఆధ్వర్యంలో రామాలయంలో ధూప దీప నైవేధ్యాలు సమర్పిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తాను ఎస్సీ కులానికి చెందడం వల్లే అక్కడ నుంచి పంపేయాలనే ఉద్దేశంతో రామాలయాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దళిత సీనియర్ నాయకులు నేతల రమేష్ బాబు, ఆలగ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పాతబస్టాండ్ ఉన్న ప్రాంతంలో 1911 వరకు చింతాలగూడెం అనే మాలపల్లి ఉండేదని ఆనాటి మాలలు రామాలయాన్ని నిర్మించుకుని పూజలు చేసేవారని గుర్తుచేశారు. కాలక్రమేణా ఆ స్థలం మున్సిపాల్టీ అవసరాల నిమిత్తం తీసుకొని, మాలపల్లిని వెన్నవెల్లివారిపేట ఉన్న ప్రాంతానికి తరలించారని వివరించారు. ఇప్పటికీ రామాలయాన్ని రక్షిస్తూ పూజాధికాలు మాలలే నిర్వహిస్తున్నారని చెప్పారు. కొందరు నగర పాలక సంస్థ కమిషనర్, తహసీల్దార్లకు తప్పుడు ఫిర్యాదు చేసి ఆలయ తాళాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. రామాలయాన్ని రక్షించి బందిలి భీమరాజు సంరక్షణలో ఆలయ నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాపుదాసి రవి, దాసరి ఆంజనేయులు, భూపతి అప్పారావు, జాలా బాలాజీ, బత్తుల అశోక్,మేతర అజయ్ బాబు,చింతా దుర్గారెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.


పాతబస్టాండ్ రామాలయం వద్ద నినదిస్తున్న నాయకులు

ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాము ప్రభుత్వాన్ని కోరారు. అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీ సామాజికవర్గంలో బోయ, వాల్మీకి కులాలను చేర్చవద్దని కోరుతూ రాష్ట్రపతికి పోస్ట్‌కార్డు ఉద్యమం ప్రారంభించాలని తీర్మానించామన్నారు. జిల్లాలో ఎస్టీ ఉద్యోగులకు న్యాయబద్ధంగా లభించాల్సిన పదోన్నతులు కల్పించాలని కోరారు. త్వరలోనే ఏలూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో తమ సంఘం కార్యవర్గాలను నిర్మిస్తామన్నారు. అనంతరం సంఘ ఏలూరు జిల్లా కార్యవర్గాన్ని విస్తరించారు. ఉపాధ్యక్షులుగా ఇస్లావతు నారాయణ, నక్కా దుర్గారావు, సహాయ కార్యదర్శులుగా భూక్యా రవి, బి.రంగారావు, కె.వీరన్న, బి.వెంకటేశ్వరరావు, సంఘ మహిళా అధ్యక్షురాలిగా కె.రజనిని ఎన్నుకున్నారు.


పోస్టు కార్డులను ప్రదర్శిస్తున్న నాయకులు

15న బహిరంగ సభకు తరలిరండి

ఏలూరు (టూటౌన్): ఈ నెల 15న విజయవాడలో నిర్వహించే భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంతెన సీతారాం పేర్కొన్నారు. పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పి.కిషోర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా, విశాఖ రైల్వే జోన్ ప్రకటించకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు కుట్రలు పన్నుతోన్న బీజేపీ ద్రోహాన్ని ఎండగట్టాలన్నారు. ఆంధ్రాకు బీజేపీ చేసిన ద్రోహానికి రాష్ట్రం నుంచి ఆ పార్టీని తరిమికొట్టాలని ప్రజలను కోరారు. ప్రజారక్షణ భేరి పేరుతో లౌకిక వాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కావాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బస్సు యాత్రలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఈ నెల 15న చలో విజయవాడ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పట్టణాలు, మండలాల నుంచి సీపీఎం కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు బీఆర్‌టీఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి మహాప్రదర్శన బయలుదేరుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఎంబీ స్టేడియంలో బహిరంగ సభ ఉంటుందని, సభకు పార్టీ అగ్ర నాయకత్వం హాజరవుతున్నట్టు రవి వివరించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	25
డీ.తిరుమల ఏలురు బీహెచ్ఈఎల్	22.15	25
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	35
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	27

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	15
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	16
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	20
ఏలూరు బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	22
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	25
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	30

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	36	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	50
వంకాయలు (కాంతులు)	20	చామదుంపలు	38
వంకాయలు (తెలుపు)	32	ములక్కాడలు	7-10
బెండకాయలు	20	కంద	40
పచ్చిమిర్చి	36	బీట్‌రూట్	40
కాకర కాయలు	24-28	కీరా దోస	40
బీరకాయలు	26	ఫ్రెంచ్‌బీన్స్	70
క్యాబేజీ	20	అల్లం	130
క్యారెట్	40	కొత్తిమీర (కట్ట)	23
దొండకాయలు	16	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	45-55	తోటకూర	10
గోరుచిక్కుడు	36	గోంగూర	06
దోసకాయలు	16	పుదీనా	05
ఆనబకాయ (1)	15- 20	క్యాప్సికమ్	50
పొట్లకాయ(1)	15- 20	చిలకడదుంప	28
		నిమ్మకాయలు (డజను)	--